
కథ

# తిరగబడిన సలహా

సీతాసత్య



**నా ఎదురుగా కూర్చున్న వ్యక్తి వైపు చూశాను. పద్దెనిమిదేళ్ళుంటాయా కుర్రాడికి. మూతి మీద మీసం ఇంకా చిక్కబడలేదు. కను రెప్పల్ని మాటి మాటికీ మూస్తూ, తెరుస్తూ తనపెద్ద కళ్ళను సిగ్గు చాటున దాచుకునే ప్రయత్నం చేస్తున్నాడు.**

**రెండు చేతుల్నీ దగ్గరగా చేర్చి ఒళ్ళోపెట్టుకుని ఒద్దికగా కూర్చుని నాముఖంలోకి నేరుగా చూడలేక చాలా అవస్థలు పడుతున్నాడా యువకుడు. అతడి కంటే వయసులో పెద్దవాణ్ణికనుక నామనసులోని ఆందోళనను అతడికి కనబడనీయకుండా దాచుకోగలిగాను నేను కొంతవరకూ. ఎందుకంటే అతడే నాకు మొదటి కేసు మరి!**

వివిధ పత్రికల్లో వస్తోన్న 'సమస్యలూ-సమాధానాలూ' బాపతు శీర్షికలకు నిత్యపాఠకుణ్ణి నేను. దాదాపు పదేళ్ళపాటు డజను పత్రికల్లో వచ్చిన పాఠకుల సమస్యలూ వాటికి వివిధ రంగాల్లో నిష్ణాతులైన వాళ్ళిచ్చిన సమాధానాలూ చదువుతున్న కొలదీ నా విజ్ఞానం అలా అలా పెరిగి పోతూ వచ్చింది.

నా విజ్ఞానం ఎంతలా పెరిగిపోయిందంటే... నా మెదడులోని అరలన్నిటిలోనూ నిండిపోయి, నేను సముపార్జించిన విజ్ఞానాన్ని బయటకు పంపించకపోతే నా మెదడే చిన్నాభిన్నమై పోతుందేమోనన్నంత!

నేను ఏదో ఒక రంగంలో నిష్ణాతుణ్ణయి ఉంటే ఏ పత్రికనో, టీవీ ఛానల్‌నో ఆశ్రయించి నాతల భారాన్ని తగ్గించుకునే వాణ్ణేమో! నా మనసులోని భారాన్ని ఏ విధంగా తగ్గించుకోవాలా? అని ఆలోచించగా ఆలోచించగా...నేనే ఇంటి ముందు బోర్డుకట్టి ఎందుకు సలహాలివ్వకూడదూ? అనిపించింది. ఉచితంగా ఎంత గొప్ప సలహా ఇచ్చినా ఆ సలహాకూ, దాన్నిచ్చేవాడికీ కూడా ఆవగింజంత విలువైనా ఉండదని లోక విదితమే కనుక ఒక శుభముహూర్తాన ఇంటి ముందు బోర్డు వ్రేళ్ళాడగట్టాను.

నేను బోర్డుకట్టిన వారం రోజులకు వచ్చిన కుర్రవాడే ఇప్పుడు నా ఎదురుగా ఉన్నాడు. అతడింతకుముందు తన సమస్యా పరిష్కారానికి ఎవరినైనా కలిశాడో లేదో గానీ నాకు మాత్రం అతడే మొదటివాడు కావడంతో కొంచెం కుతూహలంగానూ మరి కొంచెం ఆందోళనగానూ కూడా ఉంది.

''ఊ... చెప్పండి.'' అన్నాను.

అతడోసారి కనురెప్పలు ఆర్పి, ''నాకు.. నాకు ఈ మధ్య సరిగా నిద్రపట్టడం లేదండీ!'' అన్నాడు.

'హాయిగా కడుపునిండా తిని, కంటినిండా నిద్రపోవల

సిన వయసులో ఉన్న వాడికి నిద్ర పట్టకపోవడమేమిటీ?'' అనుకుని పత్రికల ద్వారా నేను సముపార్జించిన విజ్ఞానాన్ని నెమరువేసుకుని ''మరేం కంగారుపడ కండి... పరీక్షలు దగ్గరకొస్తున్నప్పుడో... గర్ల్‌ఫ్రెండ్ కాదన్నప్పుడో నిద్రపట్టకపో వడం మీ వయసులో ఉన్నవారికి సహజం! మీ సమస్య పరీక్షలా...? గర్ల్ ఫ్రెండా?'' అన్నాను.

అతడి సమస్యేమిటో అతడినోటినుంచి వినకుండానే అతడి సమస్యకు సగం పరిష్కారం దొరికిపోయినట్టే అనిపించిందినాకు. నా అంచనాకు తగినట్టే అతడి మొహంలోకి ఒక్కసారిగా వెలుగు తన్నుకొచ్చింది.

''రెండోదే!'' అన్నాడు.


''మీ గర్ల్‌ఫ్రెండ్ వయసెంత?'' అన్నాను.

''దయచేసి ఆ వివరాలేవీ అడక్కండి. ఒక్క విషయం మాత్రం చెప్తాను. ఆవిడ గర్ల్‌ఫ్రెండ్ కాదు. లేడీఫ్రెండ్. సమస్యేవిటంటే... ఆవిణ్నిగురించి తలచు కుంటేనే నాకెంతో ఉద్రేకం వచ్చేస్తుంది. కానీ తీరా ఆవిడ ఎదురుగా ఉండవలసి వచ్చేసరికి నాకు ఒళ్ళంతా చెమటలు పట్టేస్తాయి. కాళ్ళు వణికిపోతాయి. ఇలా చాలాసార్లయింది. చివరకు.... నిన్న....నిన్న...'' అంటూ ఆగాడా కుర్రవాడు.

నేను ఆసక్తిగా ముందుకు వంగి, ''ఊ...నిన్న...?'' అన్నాను.

''నిన్న...'' అని తలదించుకుని ''నువ్వసలు పెళ్ళికి పనికిరావని నన్ను ఈస డించిదావిడ'' అన్నాడు. నా పెదాలు అప్రయత్నంగానే విచ్చుకున్నాయి. ఈ సమస్యను గత పదేళ్ళలో కొన్ని వందలమంది అడగ్గా, కొన్ని పదుల మంది నిష్ణాతులు సమాధానం చెప్పారు. నా మొదటి కేసు ఇంత సులభమైనది కావడం నా కెంతో సంతోషాన్ని కలిగించింది.

''మీకు పూర్వానుభవం లేక పోవడం, ఆవిడా విషయంలో ఇప్పటికే నిష్ణా



తురాలు కావడమే మీ అపజయానికి కారణం. కడవడంత గుమ్మడికాయ కూడా కత్తి పీటకు లోకువే! అనే నానుడి దృష్టిలో ఉంచుకుని మళ్ళీ ప్రయత్నిం చండి. ఈసారి కూడా మీకు అపజయమెదురైతే మీకు ఈడైన జోడీని వెదు క్కోండి'' అన్నాను.

నా సమాధానం అతడికి నచ్చలేదని అతడి ముఖకవళికలే చెప్పాయినాకు.

''ఏం నా సలహా మీకు నచ్చలేదా...?'' అన్నాను.

అతడు నా వైపు నిరసనగా చూసి ''ఈ మాత్రం చెప్పించుకోడానికి మీ దగ్గ రకు రానక్కర్లేదు. టీ.వీ.లో 'ఎక్స్' ఛానల్‌లో వస్తోన్న 'లేతకుర్రాడు-ముదురు పడుచు' అనే అనంత ధారావాహికలో గత వెయ్యి ఎపిసోడ్స్ నుంచీ ఈ కథే చూపిస్తున్నారు. వెయ్యి ఎపిసోడ్స్ పూర్తయినా కథ ఇంకా సమస్య దగ్గరే ఉంది తప్ప పరిష్కారం దిశగా సాగడంలేదు. సీరియల్ పూర్తయేసరికి మా యువకు లకు పనికొచ్చే సూచన ఏదో ఒకటి తెలియవచ్చు. కానీ సీరియల్ పూర్తయేలోగా

## కథాకళి

# గణ సుందరుడి సందేశం

'మీరెప్పుడైనా విఘ్నేశ్వరుడిని గమనించారా?' ప్రశ్నించారు గురువుగారు గుడిలో ప్రసంగిస్తూ!

'ఏముంది ఆయనలో? ఏనుగు ముఖం. చేటంత చెవులు. బాన పొట్ట. ఏ మనిషికీ లేని విధంగా కొమ్ము. పరమ వికారమైన ఆకారానికి మీరు దేవుడు అని ఓ పేరుపెట్టి, లేనిపోని మహిమలు అంటగట్టి కతలు చెబుతున్నారు. జనాన్ని మోసం చేస్తున్నారు' గట్టిగా బదులిచ్చాడు ఓ నాస్తికుడు.

'అవును నాయనా! నువ్వన్నదే నిజం. గణపతిది పరమ వికారమైన ఆకారం. దేవుడిగా ఉండడానికి ఆ రూపానికి అర్హత లేదు. అయినా సరే, దైవత్వాన్ని పక్కనబెట్టినా గణపతి నుంచి మనం నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి' అన్నారు గురువుగారు.

'హబ్బో... ఏమిటో?' ఎగతాళిగా ప్రశ్నించాడు నాస్తికుడు.

'విను. గణపతివి చేటలంత చెవులు, నోరు మాత్రం కనిపించీ కనిపించదు. ఎక్కువగా అంటే ఎవరు చెప్పినా వినాలని, అదే సమయంలో చాలా తక్కువగా మాట్లాడాలని సూచిస్తాయవి! గణపతి ముక్కు చాలా పొడవైనది. ఏదైనా విషయాన్ని, వ్యవహారాన్ని ఇంకా సమయం ఉండగానే ముందే పసిగట్టే నేర్పు అలవరచుకోవాలని చెబుతుందది. గణపతివి చిన్న కళ్లు. దేన్నైనా నిశితంగా, చికిలించి



చూసి పరిశీలించాలని ఉద్బోధిస్తాయవి. వేదవ్యాసుడు తాను పురాణాలు చెప్పాలంటే వేగంగా రాసే వ్యక్తి కావాలని, ఆ సామర్థ్యం గణపతికి మాత్రమే ఉందని అన్నాడట. గణపతి రెండు చేతులతోనూ రాయగలడు. తద్వారా మనుషులు కూడా అలా రెండు చేతులతోనూ వేగంగా పనిచేసే శక్తిని అలవరచుకోవాలని సూచిస్తున్నాడు. గణపతి అంటే గణనాయకుడు. సకల విఘ్నాలను తన అదుపులో ఉంచుకున్నవాడు. మనిషి కూడా తనలోని దుర్లక్షణాలకు లోబడకుండా, వాటిని తన అధీనంలో ఉంచుకోవాలన్నది దీని అంతరార్థం. ఎంతటి కఠిన అనుభవాలనైనా జీర్ణించుకోవాలని బోధిస్తుంది వినాయకుడి పొట్ట. అంతగా రుచిలేని ఆహార పదార్థాలనైనా ఇష్టంగా తినాలని సూచిస్తాడు విఘ్నేశ్వరుడు ఉండ్రాళ్ల ఆహారం ద్వారా! అంతపెద్ద గణపతి ప్రయాణించేది చిన్న ఎలుక మీద! అతి తక్కువ సదుపాయాలతో, ఖర్చుతో జీవితాన్ని గడపాలని దీని సందేశం...' వివరించాడు గురువుగారు!

**నీతి:** జన్మ అనేది దైవదత్తమైనది. రంగు, ఆకారం, రూపం అనేవి ఎవరికి వారు నిర్ణయించుకునేవి కావు. అందువల్ల వాటి ఆధారంగా ఎవరినీ విమర్శించకూడదు. ప్రతిరూపానికి, రంగుకు, ఆకారానికి ప్రత్యేకమైన ప్రయోజనాలుంటాయి. తప్పుబట్టే బదులు ఆ ప్రత్యేకతల నుంచి పాఠాలు నేర్చుకోవడమే మనిషి చేయాల్సిన పని. జీవితం అంటేనే ఎదుటివారి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవడం!

- తిగుళ్ళ కృష్ణమూర్తి

నాకు సహస్ర చంద్రదర్శనం అయిపోయే ప్రమాదం ఉందనే ఆలోచనలో ఈలోగా మీరేదైనా చెప్పగల రేమోననే ఆశతో వచ్చాను. మీరు చెప్పిన సలహా విన్నాక మీకంటే మా స్నేహితులే నయమనిపిస్తోంది.'' అని నావైపు చూడనైనా చూడకుండా వచ్చేటపుడు పిల్లిలా అడుగులు వేసుకుంటూ వచ్చినవాడు, వెళ్ళేటపుడు పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ పులిలా ఠీవిగా వెళ్ళిపోయాడు.

సాయంత్రం... కన్సల్టింగ్ రూమ్ అని నేను పేరు పెట్టుకున్న వీధి గదితలుపులు మూసేద్దామనుకునే లోగా... ఒక నడివయసు వ్యక్తి వంగిపోయి కుంటు కుంటూ నడుస్తూ, రొప్పుతూ వచ్చాడు. వస్తూనే నా ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుని ఉపోద్ఘాతం ఏమీ లేకుండా చెప్పడం ప్రారంభించాడు.

''నాకు పెళ్ళయి ఇరవై ఏళ్ళయింది. నలుగురు పిల్లలు నాకు. అందరూ నాకు పుట్టిన వాళ్ళే! పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ కూడా చేయించుకున్నాను. వయసులో ఉన్నపుడు పందెంగుర్రంలా పరుగులు తీసిన నేను ఇప్పుడు అడుగు తీసి అడుగు వేయలేని కుంటి గుర్రంలా అయిపోయాను. ఇవి నా మాటలు కాదు. పాతికేళ్ళు నాతో కాపురం చేసిన నా భార్యామణిగారి ప్రశంసా వాక్యాలివి.

వయసుతోపాటు అది సహజమేనని సరిపెట్టుకుందామంటే... మా ఆవిడ నన్నలా అనుకోనివ్వడంలేదు..'' అని ఆగాడు.

నేను ప్రోత్సాహపూర్వకంగా అతడివైపు చూశాను.

''మా ఇరుగింటి పొరుగింటి అమ్మలక్కలకు టీవీ సీరియల్స్ చూసే సమయంలో తప్ప మిగిలిన సమయాల్లో నోళ్ళు మూతలు పడవు. వాళ్ళ టీవీలో వచ్చే రామాయణం, భారతం, భాగవతం, శివ పురాణం వగైరా ఇతిహాసాలకు సంబంధించిన సీరియల్స్‌ను ఎంత భక్తి శ్రద్ధలతో చూస్తారో అంత శ్రద్ధగానూ బూతుపురాణపు కబుర్లు నోళ్ళు నొప్పి పుట్టేవరకు చెప్పుకుంటూనే ఉంటారు.

వాళ్ళ ప్రధాన టార్గెట్స్ మొగుళ్ళే! రోజూ రాత్రి అవుతుందంటేనే భయం వేస్తోంది. అసలు రాత్రనేదే లేకుండా ఇరవైనాలుగ్గంటలూ పగలే ఉంటే ఎంత బావుంటుందో అనిపిస్తోంది.

ఇదినా ఒక్కడి సమస్యేకాదు. మా కాలనీ మగవాళ్ళందర్నీ వేధిస్తోన్న సమస్య. మీరు సరైన పరిష్కారం సూచించాలే గానీ... మీరూహించలేనంత మొత్తాన్ని ఫీజుగా ఇచ్చుకుంటాం అందరం కలిసి. ఎడ్వాన్స్‌గా ఇది ఉంచండి.'' అంటూ పాంటు వెనుక జేబులోంచి చేతికందినంత చిల్లర తీసి నాముందు అరచేతిని చాపి తన అరచేతిలో ఉన్న చిల్లర డబ్బుల్లోంచి రంగు వెలిసిపోయి బాగా పాతబడిపోయిన ఒక అర్ధరూపాయి బిళ్ళను జాగ్రత్తగా వెదికి ఏ కోహినూర్ వజ్రాన్ని నాకు దానమిస్తున్న వాడిలా అతికష్టం మీద దాన్ని నా టేబుల్‌మీద పెట్టి నా వైపు చూశాడు.

మొదటి వాడు తిట్టకపోయినా ఇంచుమించు అదే అర్థం వచ్చే ఎక్స్‌ప్రెషన్ ఇచ్చి నన్ను నిరాశపరచి వెళ్ళిపోయాడు. ఇప్పుడీ నడివయసు కుంటి గుర్రంగాడు తన విలువైన ఆస్తినేదో నాకు ధార బోస్తున్నట్టుగా తవ్వకాల్లోంచి తవ్వి తీసినట్టుగా కనిపిస్తోన్న అర్ధరూపాయి బిళ్ళనొక దాన్ని ఎడ్వాన్స్‌గా నాకు దానం చేశాడు.

ఆ అర్ధరూపాయి బిళ్ళవైపు ఓసారి నిర్వికారంగా చూసి అతడితో అన్నాను.

''పిల్లలుకాస్త పెద్దవాళ్ళయి ఎవరిపనులు వారు చేసుకునే వయసుసొచ్చేసరికి ఇంటి పట్టునుండే ఆడ వాళ్ళకు కావలసినంత తీరిక దొరుకుతుంది. ఆ ఖాళీ సమయాల్లో ఏం చేయాలో తెలియక ఇటువంటి విషయాలపట్ల ఆసక్తి పెంచుకుంటారు. అది సహజమే!

ఇది మీ ఒక్కరి సమ్యేకాక మీ వయసులో ఉన్న మీకాలనీ మగవాళ్ళందరి సమస్యా అంటున్నారు కాబట్టి దీనికి రెండే రెండు పరిష్కారాలున్నాయి. ఒకటి... వెంటనే మీ కాలనీ వాళ్ళందరూ ప్రస్తుతం ఉంటోన్న ఇళ్ళు ఖాళీ చేసేసి ఈ ఊళ్ళో తలో దిక్కులోనూ ఇళ్ళు వెదుక్కోవడం. అలా చేసినా అది తాత్కాలికమే!

మళ్ళీ కొత్త చోటకూడా ఎక్కడికక్కడ గ్రూపులు ఏర్పడ్డాక మీరదేపని చేయాల్సొస్తుంది. రెండు... ఈ సమస్యతో బాధపడుతోన్న మగవాళ్ళందరూ కూడాబలుక్కుని ప్రతివాడూ పక్కింటి వాడి పెళ్ళాం మీద మోజుపడుతున్నట్టుగా నటించడం. అంటేలేని సమస్యను ఉన్నట్టుగా భ్రమింపచేసి మీ మీ

భార్యల మనసుల్ని మరో వైపు మళ్ళించడం'' అని ఆగాను.

నా మాటలు పూర్తిగాకముందే అతడు నోరు విప్పాడు. ''పెనం మీదినుంచి బయట పడేదారి చెప్పవయ్యా ఉంటే.. పెనం మీద నుంచి పొయ్యిలో దూకమని సలహా ఇస్తావా? చాల్చాలే! కోపంగా అంటూ టేబిల్ మీద ఉంచిన అర్థ రూపాయి బిళ్ళను తీసి తనపాంటు వెనుక జేబులోకి సరఫరా చేసి కుర్చీలోంచి లేచి తను కూర్చున్న కుర్చీని బలంగా తన్ని రేసుగుర్రంలా బయటకు దూసుకు పోయాడు.

***

ముందు రోజు జరిగిన అనుభవాలు పీడకలల రూపంలో రాత్రంతా నిద్రను పాడుచేయడంలో మర్నాడు రోజూకంటే ముందుగానే లేచి త్వరగా తయారై ఈరోజైనా అదృష్టం తలుపుతడితే బావు ణ్ణని భావిస్తూ వీధి గదితలుపు తీసేలోగానే ఎవరో తలుపు తట్టడంతో ఆలస్యం చేయకుండా తలుపు తెరిచిన నాకు నవ్వుమొహంతో ఒక వ్యక్తి కనిపిం చాడు. సుమారు ఇరవై, ఇరవైరెండేళ్ళ వయసుం డొచ్చా యువకుడికి.

అతడి కళ్ళలో చలాకీదనముంది. అతడి జుట్టు రింగులు రింగులుగా తిరిగి ఉంది. నీట్‌గా 'షేవ్ చేసుకున్న అతడి గడ్డం నీడ చూసుకోవచ్చా అన్నం తగా మెరుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఏ అమ్మాయైనా చూడగానే మెచ్చేటట్టుగా ఉన్నాడు. ఇతగాడి సమస్యేమిటో?!.... నిన్నవచ్చిన వాళ్ళిద్ద రికీ వాళ్ళకు నచ్చని సలహాలిచ్చి దెబ్బతిన్నాను. ఈ రోజైనా ఇతడికి నచ్చే సలహా ఇవ్వాలి! అనుకుంటూ ''రండి...రండి..'' అన్నాను.

నా ఎదురుగా ఉన్న కుర్చీలో ఆసీనుడయ్యాక ''నన్నో అమ్మాయి ఇష్టపడుతోంది. నాకూ ఆ అమ్మాయి అంటే ప్రాణం! అందరిలానే ఆ అమ్మా యికీ ఓ నాన్న ఉన్నాడు. అన్నీ తనకే తెలుసునను కునే అజ్ఞానుల సంఘమేదైనా ఉంటే దానికి ఎన్నిక లేకుండా ఏకగ్రీవంగా అధ్యక్షుడు కాదగినవాడా పెద్దమనిషి...'' అన్నాడాయువకుడు.

''అర్థమైంది.. మీ ఇద్దరి పెళ్ళికీ ఆ అజ్ఞాని అడ్డు పడుతాడేమో! అనేదీ మీ బుర్రను తొలుస్తోన్న సమస్య. అంతేగా?!'' అన్నాను.

'అంతే!' అన్నట్టుగా తలుపాడాయువకుడు.

''ఆ అజ్ఞానిగురించి వివరాలేమైనా చెప్పగ లరా?'' అన్నాను.

ఆ యువకుడు నావైపోసారి ఎగాదిగా చూసి, ''ఏం చెప్పమంటారు? నాగర్ల్‌ఫ్రెండ్ రామచిలు కలా ఉంటే దానిబాబు బొంతకాకిలా ఉంటాడు. ఇహ తిండి విషయానికొస్తే పంది ఆయనకు ఆదర్శం. అదీ, ఇదీ అని లేకుండా ఏది దొరికితే అది ఎప్పుడుబడితే అప్పుడు తినేసి అరాయించుకోవడం ఆయన ప్రత్యేకత.

ఇంకా ఆయనకు సినిమాలంటే ఇష్టంలేదు. రాజకీయాలపట్ల ఆసక్తిలేదు. వయసులో ఉన్న యువతీయువకులు ప్రేమలో పడడమనే విష యాన్ని ఘోరమైన సాంఘిక దురాచారంలా భావి స్తాడాయన. ప్రేమ అనే పదానికి సమానార్థకం పైత్యం అని మనసావాచా నమ్ముతాడాయన. ఆ బొంతకాకి గూటినుంచి నా ప్రియమైన రామచి లుకనెలా బయటకు తీసుకొచ్చి నాదాన్ని చేసుకో వాలా? అనేదే నా సమస్య!'' అన్నాడు.

అతడి సమస్య పరిష్కారానికి ఓ రూపం అప్పుడే నా మనసులో ఏర్పడి పోవడంతో నా పెదాలమీదకు నవ్వు తోసుకొచ్చింది అప్రయ త్నంగా.

''మన సినిమాలూ, కథలూ ఎంతపాతవో మీ సమస్యకూడా అంతే పాతది. పరిష్కారం కూడా అంతే పాతది. బొంతకాకి కర్మకు దాన్నొదిలేసి ఓ శుభముహూర్తాన ఇద్దరూ గుట్టుగా లేచిపోయి ఏగుళ్ళోనో పెళ్ళి చేసేసుకోవడమే!'' అన్నాను నేను. ఈ మాత్రం ఆలోచన ఈ రోజుల్లో ఎలిమెంటరీ స్కూలు కుర్రాడికిక్కూడా ఉంటుంది కదా! అని మన సులో ఓవైపు తొలుస్తోన్నా.

కానీ నా ఊహకు భిన్నంగా ''మీరు నిజంగానే అంటున్నారా? అలా చేస్తే మా సమస్య పరిష్కారం అయిపోతుందా? తరువాతేమీ ఇబ్బందులుండ వా?'' అన్నాడా యువకుడు నన్ను అపనమ్మకంగా చూస్తూ.

నిన్న వచ్చిన వాళ్ళు నా సలహా విని వినగానే నా మొహం మీదే తిరగొట్టారు. కానీ ఈ యువ కుడు నేనేదో అద్భుతమైన సలహా ఇచ్చినట్టు మాట్లాడడం నాకు ఆశ్చర్యంతోపాటు అతడిపట్ల ఒక రకమైన అభిమానాన్ని కూడా కలగజేసింది.

''సమస్యలుండవా ఉంటే చిన్న చిన్న సమస్య లుంటాయి. కొన్నాళ్ళు మీ కోసం ఆ అమ్మాయి తల్లి దండ్రులు వెదికించడం, మీరు ఒకవేళ వాళ్ళకు దొరి కితే మిమ్మల్ని బెదిరించడం వంటి చిన్న చిన్న ఒడి దుడుకులుంటాయి. మీకో పిల్లో, పిల్లవాడో పుడితే నెమ్మదిగా వాళ్ళే సర్దుకుంటారు. కావల్సిందల్లా మీ ఇద్దరికీ కొంచెం గుండె నిబ్బరం అంతే!'' అన్నాను.

అతడు నా చేతులు పట్టుకుని ఊపేస్తూ, ''చాలా థాక్సండీ! మీరే అలా అన్నాకా నాకింకే దిగులులేదు.'' అన్నాడు. అతడి మాటల్లో ఏదో అపస్వరం ధ్వనించింది నాకు. 'మీరే.. అలాఅన్నా రంటే! అన్నాడేవిటి?!' నా మనసేదో కీడు శంకిం చింది.

నేనేదో అనేలోగా అతడే అన్నాడు. ''మిమ్మ ల్నిక సస్పెన్స్‌లో ఉంచడం భావ్యం కాదు. నా గర్ల్ ఫ్రెండ్ మీ అమ్మాయే! మిమ్మల్ని బొంత కాకి లోనూ, పందితోనూ పోల్చినందుకు మరోలా అను కోకండి. నా సమస్యకు మీ నుంచి నాక్కావల్సిన సమాధానం రావడం కోసమే మిమ్మల్నిలా వర్ణించా ల్సివచ్చింది. మీరు మరీ బొంతకాకిరంగులో ఏమీ ఉండరులేండి.

ఉంటేగింటే బొంతకాకికే కొద్దో గొప్పో మీ పోలి కలుండొచ్చేమో!''

నా కుర్చీకి ఎదురుగా ఉన్న అద్దంలో నా మొహం కాక, నల్లగా నిగ నిగ లాడే బొంతకాకి 'కావు కావు' మని అరుస్తూ కనిపించడంతో నా కళ్ళు బైర్లు కమ్మి నా కుర్చీముందున్న టేబుల్ మీద తలవాల్చి దబ్బున పడిపోయాను.

ఆ తరువాతేమైందో నాకు తెలియదు.

★


చిరునామా:

కె. రామసీత (సీతాసత్య)

కె.వి.వి.ఎస్. రాజు

సీనియర్ లైజన్ ఆఫీసర్, కాఫీ బోర్డ్,

మినుములూరు - 531 024

పాడేరు మండలం, విశాఖపట్నం జిల్లా


## బంగారం అంటే అసహ్యం....



నయనతారతో చిట్‌చాట్

**ఎక్కువగా దేని మీద ఖర్చు పెడతారు?:** బంగారం కొనడం అంటే అస్సలు ఇష్టం లేదు. బంగారు నగలు కూడా ఎక్కువ కొనుక్కోను. ప్లాటినం జ్యూయలరీ అంటే మక్కువ. ప్లాటినం రింగ్స్ కలెక్షన్స్ చాలా ఉన్నాయి నా దగ్గర.

**మీ బలం:** దేవుడు. ఈ రోజు నేను ఈ స్థితిలో ఉన్నానంటే....అది భగవంతుడి దయ

**గాసిప్స్:** హీరోయిన్లకు గాసిప్స్ సర్వసాధా రణం. వాటిని చూసి సరదాగా నవ్వుకుంటానే తప్ప బాధపడను. మీకో సంగతి తెలుసా? నేను కాలేజీ చదివే రోజుల్లో సినిమా హీరోయిన్ల గాసిప్స్ అంటే పడి చచ్చేదాన్ని అవంటే అంత ఇష్టం నాకు.

**హాబీలు:** దూరప్రాంతాలకు ఒంటరిగా కారు డ్రైవ్ చేసుకుంటూ వెళ్లడం. ఇప్పుడు అది కుద రడం లేదు.

**ఇష్టమైన ఆహారం:** నార్త్ ఇండియన్ ఫుడ్ అంటే చాలా ఇష్టం. వండడం రాదు కానీ బాగా తినిపెడతాను.

**సౌందర్య రహస్యం:** హీరోయిన్‌గా సక్సెస్ కావాలంటే కొన్ని త్యాగం చేయాలి. నేను కూడా వాటిని త్యాగం చేసేసి నా అందాన్ని కాపాడుకుం టున్నాను. అవి ఏవి అంటే మాత్రం టాప్ సీక్రెట్.